కర్నూలు | నంద్యాల

వార్త

25 అక్టోబర్ 2025 శనివారం పేజీలు 4

అనువులు తీసిన..అతివేగం..!

- బైకర్‌ను ఢీ కొట్టి పారిపోతుండగా ప్రమాదం
- పోలీసుల అదుపులో ఇద్దరు డ్రైవరు
- 19 మంది ప్రయాణికులు సజీవ దహనం
- బైకర్ స్పాట్ డెడ్
- రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- ప్రమాదంపై పూర్తి విచారణ హోం మంత్రి
- బస్సులో సేఫ్టీ మెజర్స్ పెంచుతాం.. మంత్రి రాంప్రసాద్ రెడ్డి

కర్నూలు,ప్రభాతవార్త :



నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. అతివేగం.. కారణం ఏదైనా నిండు ప్రాణాలను నిశీధిలో కలిపేసింది. అందులో అహం శుభం తెలియని చిన్నారుల కూడా ఉన్నారు ఈ దారుణంలో మాంసపు ముద్దలు కూడా మసిబొగ్గుల్లాగా కనిపిస్తున్నాయి ఆ మసిబోగ్గుల కుప్పలు అయిన వారికి ఆనవాలుగా అప్పగించే పరిస్థితి వచ్చింది. ఈ దారుణానికి కారణం ఓ డ్రైవర్ దుర్మార్గమే. అతివేగంతో బైకర్ ను చంపి తప్పించుకోబోయి బస్సులోని 19 మంది ప్రాణాలు బలిగొన్నాడు. ఈ దారుణ సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్నో కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. మాటలకందని విషాదం ఇది.

కాసేపట్లో తెల్లవారు తుందనగా.. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులో 20 మంది జీవితాలు తెల్లవారి పోయాయి. కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు గ్రామ సమీపంలోని నాయకల్లు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. బైక్ ను ఢీకొన్న బస్సులో మంటలు చెలరేగగా.. 19 మంది సజీవ దహన మయ్యారు. బైక్ పై ఉన్న వ్యక్తితో కలిపి మొత్తం 20 మంది మరణించారు. మరో 22 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఎమర్జెన్సీ డోర్, విండో ద్వారా బతికి బయటపడ్డారు. క్షతగాత్రులకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తు న్నారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు కలిసి సుమారు 43 మందితో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు (డీడీ 01 ఎన్ 9490) హైదరాబాదు నుంచి బెంగుళూరు బయలు దేరింది. కర్నూలు జిల్లా కేంద్రం దాటిన తర్వాత కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాంతంలోని నాయకల్లు ప్రాంతానికి 3 గంటల సమయంలో చేరుకుంది. ప్రయాణికులంతా గాఢ నిద్రలో

ఉన్నారు. అదే సమయంలో కర్నూలు నగరంలోని ప్రగతి నగర్ కు చెందిన శివశంకర్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బస్సు ముందు వెళ్తున్నాడు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సు ముందు వెళ్తున్న బైక్ న్ను ఢీకొట్టాడు. దీంతో బైక్ పై ఉన్న శివశంకర్ ఎగిరి రోడ్డు పక్కన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బైక్ను ఢీకొన్న విషయం గుర్తించిన డ్రైవర్ బస్సు ఆపితే ప్రమాదంపై కేసు అవుతుంది లేదా మరో వివాదం అవుతుంది అనే ఉద్దేశంతో బస్సును ఆపకుండా మరింత వేగంగా ముందుకు వెళ్ళాడు. అయితే బైక్ పై ఉన్న శివశంకర్ మాత్రం రోడ్డు పక్కన పడ్డాడు బైక్ మాత్రం బస్సు కిందికి వెళ్ళింది. బైకు దాటి వచ్చామనే ఉద్దేశంతో డ్రైవర్ ముందుకు వెళ్లాడు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పెద్ద శబ్దంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సు బైక్ ను ఢీకొన్న సమయంలో బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలా కొంత దూరం వెళ్లగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వ్యాపించడంతో బస్సుకు మంటలు అంటుకున్నట్లు నిపుణులు తేల్చారు. బస్సులో ఉన్న ఫ్యాబ్రిక్ ప్లాస్టిక్ తదితర పలుచని వస్తువుల కారణంగా క్షణాల్లో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. అప్పటికే డ్రైవర్ బస్సును ఆపి సహచర డ్రైవర్‌ను...

• వివరాలు 2లో

ఆబస్సు ఎప్పుడూ.. నిబంధనల ఉల్లంఘణలే..!

: సీటింగ్ పర్మిట్ మాత్రమే స్లీపర్

: 16 ట్రాఫిక్ చలానాలు రూ.23,120

: అరేంజ్మెంట్లుడిజైన్ మార్చినా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా..

నిబంధనలే పాటించని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తో పాటు కావలసిన అన్ని అనుమతులు ఉన్నాయి. అదే మరి వేమూరి కావేరి ట్రావెల్స్ మాయాజాలం.. వారి మాయలో పడి అధికారులు అన్ని సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకొని ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఉన్న డిజైన్ లో ఒక్క చిన్న మార్పు జరిగిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు.. పూర్తిగా సీటింగ్ డిజైన్ ను స్లీపర్ డిజైన్ గా మార్చినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారు. కర్నూలు జిల్లా శివారులోని చిన్నటేకూరు సమీపంలో జాతీయ రహదారి44పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యమే కాక యాజమాన్య తప్పిదాలు కూడా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఒక బైకును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఆ బస్సు డిజైన్ లో నిబంధనలు ఉల్లంగించారు. 43 సీట్ల కెపాసిటీతో రిజిస్ట్రేషన్ అయిన బస్సును స్లీపర్ కం సీటింగ్ బస్సుగా నడిపించారు. ఇప్పటికి బస్సు సర్వీసు ఏడు సంవత్సరాలయింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో స్లీపర్ అరేంజ్మెంట్స్ చేయడానికి గుర్తించలేదా.. గుర్తించినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక స్థానిక ఆర్టిఏ అధికారుల తనిఖీలలో కూడా స్లీపర్ డిజైన్ అనుమతించారు. బస్సు రిజిస్ట్రేషన్ నంబరు డీడీ 01, ఎన్ 9490 కాగా, ఇది 2018 మే 2న డామన్-డయూ ప్రాంతంలో వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్టర్ అయినట్టు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. రవాణా శాఖ వివరాల ప్రకారం, ఈ బస్సుపై 2024 జనవరి 27 నుండి 2025 అక్టోబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం... 16 ట్రాఫిక్ చలాన్లు..

• వివరాలు 2లో

బస్సు ఢీకొన్న బైకర్ మృతి ..

కర్నూలు శివార్లలో19 మందిని సజీవ దహనం చేసిన బస్సు ప్రమాదం సంఘటనలో.. బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటనలో అసలు ఆ వ్యక్తి ఎవరు ఆ సమయంలో అక్కడ ఎందుకు ఉన్నాడు అనే అంశంపై ఆసక్తి నెలకొంది. కర్నూలు నగర శివారులలోని ప్రగతి నగర్ లో నివాసముంటున్న శివశంకర్ తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నాడు. అతని తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. తల్లి లక్ష్మమ్మ అతని సోదరునితో కలిసి నివాసం ఉంటున్నాడు. అతను తరచుగా డోన్ పట్టణంలో భవన నిర్మాణ పనులు చేసేవాడు. ఈ మధ్యకాలంలో అతనికి వివాహం చేసే నిమిత్తం పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబంలో ఏదైనా విభేదాలు వచ్చాయా అనే విషయంపై స్పష్టత లేదు. గురువారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. తర్వాత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి డోన్ పట్టణానికి వెళ్తున్నానని చెప్పాడు. మళ్లీ రాత్రి పది గంటల సమయంలో ఇంటికి వస్తానని చెప్పాడు. తర్వాత ఎలాంటి సమాచారం లేదు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో పోలీసులు అతని తల్లికి ఫోన్ చేసి శివ శంకర్ మృతి చెందాడని తెలిపారు. అసలు ఆ సమయంలో అక్కడ ఎందుకు ఉన్నాడు.. అనే విషయంపై కుటుంబ సభ్యులు సైతం స్పష్టత ఇవ్వలేని పరిస్థితి. అయితే బస్సు డ్రైవర్ కారణంగా అమాయకులు మృతి చెందారని స్థానికులు అంటున్నారు

బైకును బస్సు ఢీ కొట్టలేదు..

: ఎస్పీ విక్రాంత్ బస్సు వెళ్లేసరికే రోడ్డుపై బైక్ పడి ఉంది

: పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ స్టేట్ మెంట్

: కేసును నీరుగార్చే వ్యవహారం అంటున్న ప్రజా సంఘాలు

కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి అతివేగమే కారణమని.. ముందు వెళ్తున్న పల్సర్ బైక్ ను డ్రైవర్ ఢీకొట్టాడని ఉదయం నుంచి చర్చ జరుగుతుంది. అయితే ఆ విషయాన్ని జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ఒక్కసారిగా తిరగేశారు. అసలు బస్సు బైకును ఢీకొట్టనే లేద న్నారు. బస్సు వెళ్లే సమ యానికి రోడ్డుపై బైక్ పడి ఉందన్నారు. బస్సు రోడ్డుపై

పడి ఉన్న బైకును మాత్రమే ఎక్కిందని.. వెంటనే ఆపిన బస్సు డ్రైవర్ కిందికి దిగి చూసి బస్సు కింద బైకు ఉన్నట్లు గుర్తించాడని సీన్ వివరించారు. ఇదంతా పోలీసులకు లొంగి పోయిన అసిస్టెంట్ డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హోమ్ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో వివరించారు.

ఎస్పీ వివరణ పై పలువురు అభ్యంతరాలు చెబుతున్నారు. రోడ్డుపై బైక్ పడి ఉంటే పక్క నుంచి వెళ్ళాలి గాని బైక్ పైకి ఎందుకు ఎక్కించారు.. సరే బైక్ పైకి బస్సు ఎక్కిన వెంటనే బస్సును ఆపారని చెబుతున్నారు... ఆ కొద్ది సమయంలోనే బైక్ నుంచి మంటలు పూర్తిగా విస్తరించాయా.. అని ప్రశ్నిస్తున్నారు. అన్నింటిని మించి బైక్ పై బస్సు ఎక్కిందని నింపాదిగా బస్సు ఆపి కిందకు దిగి పరిశీలించే సమయంలో ప్రయాణికులను కిందికి దింపలేకపోయారా అని నిలదీస్తున్నారు. ఇదంతా కేసును నీరు గార్చే వ్యవహారం అని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

బస్సు ప్రమాద.. బాధితులకు మెరుగైన వైద్యం..

: 19 మంది సజీవ దహనం 12 మందిని హాస్పిటల్ కు తరలింపు

కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త : ఈరోజు కర్నూల్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్ కావేరి ప్రమాదం నాకు గురి అయింది ఇందుకు సంబంధించి కర్నూలు ప్రభుత్వా సుపత్రికి జతగాత్రులను తరలించడం జరిగింది దీనికి సంబంధించి కర్నూలు

ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా 12మంది అడ్మిషన్ అయ్యారు వారికోసం ప్రత్యేక డాక్టర్ టీం ను అరేంజ్ చేసి వారికి ట్రీట్మెంట్ ఇచ్చారు ఆరు మంది అప్పటికప్పుడే డిశ్చార్జ్ అవ్వగా 5 మందిని అడ్మిషన్ లో ఉన్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు అంతేకాకుండా బస్సులో మరణించిన 19 మందిమృతదేహాల కొరకు మార్చురిరూమ్ దగ్గర అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి 19 ఫ్రీజర్ బాక్స్ లను రెడీ చేసి అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఏ క్షణంలో ఏమి కావాలన్నా అందించడానికి ప్రభుత్వాసుపత్రి సిబ్బంది అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని

సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు

మృతులకు.. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

: ఇకపై బస్సుల్లో మరిన్ని సేఫ్టీ మెజర్స్రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటిం చారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సుదగ్ధం ప్రమాద సంఘటనను పరిశీలించిన అనంతరం రాష్ట్ర హోం మంత్రి అనిత తో పాటు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొ న్నారు. కొత్తగా వచ్చిన బస్ లకు అన్నిటిలోనూ ఆటోమేటిక్ గా ఫైర్ అలారం సిస్టం ఎనేబుల్ చేస్తున్నామని, తీసుకోవాల్సిన సేఫ్టీ మెజర్స్ అన్నీ తీసుకుంటున్నామన్నారు.. ప్రమాదానికి గురైన బస్సు 7 సంవత్సరాల బస్ కాబట్టి ఇందులో ఫైర్ అలారం సిస్టం లేదన్నారు.. హైవేల మీద ఈ విధంగా అగ్నికి సంబంధించి ఇది 3 వ ఇన్సిడెంట్ అన్నారు.. ఈ అంశం పై తెలంగాణ, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో నూతన గైడ్లైన్స్ వేసుకుని వచ్చే విధంగా చర్చించడం జరిగిందని, సెంట్రల్ కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. బస్సులో వివిధ రకాల రాష్ట్రలకు సంబంధించిన వారు ప్రయాణం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది మరణించిన 6 మంది ప్రయాణికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఎక్స్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రకటించడం జరిగిందన్నారు.. అదే విధంగా కర్ణాటక తెలంగాణ

రాష్ట్రాల మంత్రులతో మాట్లాడ్డం జరిగిందని వారు కూడా మనం ఇచ్చే విధంగానే ఎక్స్రేషియా ప్రకటిస్తున్నారన్నారు... తమిళనాడు, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడా ఇదేవిధంగా ఎక్స్రేషియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకముందు చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పరిశీలిం చారు.. ప్రమాదం ఏ విధంగా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిం చారు.. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రులు వైద్యులను ఆదేశించారు.. మంత్రుల వెంట డిజిపి హరీష్ కుమార్ గుప్తా, డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

కావేరి బస్సు ప్రయాణికుల జాబితా..

కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44 పై అగ్ని ప్రమాదానికి గురైంది... బస్సు ప్రయాణికుల జాబితా.. అశ్విన్‌రెడ్డి(36), జి.ధాత్రి(27), కీర్తి(30) పంకజ్(28),యువన్ శంకర్‌రాజు(22) తరుణ్ (27), ఆకాశ్(31), గిరిరావు(48), బున సాయి (33), గణేశ్(30),జయంత్ పుష్పాహా(27) పిల్వా మిన్ బేబి(64), కిశోర్ కుమార్(41) రమేష్, అతని ముగ్గురు కుటుంబ సభ్యులు రమేష్(30), అనూష(22), మహ్మద్ ఖైజర్(51), దీపక్ కుమార్ 24 అన్డోజ్ నవీన్‌కుమార్(26), ప్రశాంత్(32) ఎం.సత్యనా రాయణ(28), మేఘనాథ్(25) వేణు గుండ(33),చరిత్(21), చందనమంగ(23) సంధ్యా రాణి మంగ(43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28) సూర్య(24) హారిక(30), శ్రీహర్ష(24) శివ(24), శ్రీనివాసరెడ్డి(40), సుబ్రహ్మణ్యం(26) కె.అశోక్(27), ఎం.జి.రామారెడ్డి(50) ఉమాపతి(32), అమృత్ కుమార్(18), వేణుగోపాలరెడ్డి(24)

వైద్య కళాశాలల ప్రైవేట్ పరంకు వ్యతిరేకంగా వైసీపీ ఆందోళన బాటకు సిద్ధం

– 28న చేపట్టే ధర్నా కార్యక్రమాలపై పోస్టలర్ల ఆవిష్కరణ

కోడుమూరు,అక్టోబర్ 24, ప్రభాతవార్త :



గత వైసీపీ ప్రభుత్వం సాధించిన వైద్య కళాశాలలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకితిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ ఆందోళన బాటకు సర్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 28న వతేదిన తలపెట్టిన నియోజకవర్గ కేంద్రంలోని తాహశీల్దార్ల కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. దిగ్విజయంగా సాగేందుకు జిల్లా వైసీపీ కన్వీనర్ ఎస్వీమోహన్‌రెడ్డి,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు వైసీపీ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల వైసీపీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆ రోజున స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర నుంచి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఆ తరువాత తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ బైటింటి రమేష్ నాయుడు తెలియజేశారు. వైసీపీ నాయకులు ఆదిమూలపు సతీష్, మద్దిలేటి, లాయర్ ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, కరెంట్ మల్లారెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాసులు, సాజిత్, లింగమయ్య, విజయులరెడ్డి,దుబ్బరఘు పాల్గొన్నారు.

అసువులు తీసిన..అతివేగం..!

(మొదటి పేజీ తరువాయి) : నిద్ర లేపాడు. ఇంతలో బస్సులో పొగ అమ్ముకుంది. ప్యాసింజర్ క్యాబిన్ డోర్ తీశారు. కానీ బస్సు మెయిన్ డోర్ ఓపెన్ కాలేదు. అప్పటికే ప్రయాణికుల అరుపులు మొదలయ్యాయి. గందరగోళం నెలకొంది. కొందరు ప్రయాణికులు డ్రైవర్ డోర్ నుండి కిందికి దిగేశారు చాలామంది పెద్ద శబ్దంతో నిద్ర నుంచి తేరుకున్న చూడగా బస్సు మంటల్లో ఉంది. వెంటనే ఎమర్జెన్సీ డోర్ ద్వారా, కిటికీల ద్వారా దాదాపు 22 మంది బస్సులో నుంచి తప్పించుకుని బతికి బయటప డ్డారు. ఇద్దరు డ్రైవర్లు బస్సు దిగి పరారయ్యారు. నిద్రలో ఉన్న వారు మాత్రం బయటకు రాలేకపోవడంతో సజీవ దహనమయ్యారు. 19 మంది బస్సులోనే మంటల్లో కాలిపోయి మరణించారు. బైకర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది బస్సులో మంటలను అదుపు చేశారు. ప్రాణాలతో బస్సు నుంచి బయటపడిన వారిని పోలీసులు కర్నూలు ప్రధాన ఆస్పత్రికి తర లించారు. ఘటన స్థలాన్ని కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పరిశీ లించారు. మంటలకు బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అందులోని కాలిపోయిన మృత దేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తు పట్ట డానికి వీలు లేకుండా తయారయ్యాయి. అతిక ష్టంమీద బస్సుల్లో సజీవ దహనమైన 19 మంది మృతదేహాలను వెలికి తీశారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. డీఎన్ఏ పరీక్షలు నిర్వహించిన తర్వాత మృతదే హాలను వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. బస్సు నుంచి బయటపడి గాయపడిన వారిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 12 మంది చేరారు. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. మరో ఆరుగురు చికిత్స తీసుకుంటున్నారు. ఈ బస్సు దగ్ధం ఘటనపై ఉళ్లిందకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు 125 సీ/ఏ , 106 సీ/1 సెక్షన్ల మేరకు అభియోగాలు నమోదు చేశారు.

ఆబస్సు ఎప్పుడూ.. నిబంధనల ఉల్లంఘణలే..!

(మొదటి పేజీ తరువాయి) : నమోదయ్యాయి. వీటిలో నో ఎంట్రీ జోన్లలోకి ప్రవేశించడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ఉన్నాయి. ఈ చలాన్లకు సంబంధించిన రూ.23,120 జరిమానా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే, బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్, 2027 మార్చి 31 వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్, 2026 ఏప్రిల్ 20 వరకు ఇన్సూరెన్స్ చెల్లుబాటు అవుతున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు సాంకేతికంగా సరిగా ఉన్నప్పటికీ, బైకును బలంగా ఢీకొట్టడం వల్ల మంటలు వ్యాపించిన అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రమాదంపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తు నివేదిక ఆధారంగా భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కందనాతి మారెమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలు..!

పెద్దకడబూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీశ్రీ కందనాతి మారెమ్మ అవ్వ నూతన దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ కందనాతి మారెమ్మ అవ్వ దేవత శిలా విగ్రహం, పంచలోహ విగ్రహం, సింహ వాహన ప్రతిష్ట వేడుకలు శుక్రవారం గ్రామస్తులు వైభవంగా జరుపుకున్నారు దేవాలయంలో ఆలయ పూజారుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు శుక్రవారం మధ్యాహ్నం గ్రామ దేవత విగ్రహాలకు వివిధ రకాల పూజలు చేసి అమ్మవారి నూతన విగ్రహాలను ప్రతిష్టించారు, ఈ విగ్రహాల ప్రతిష్ట వేడుకలకు టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం రెడ్డి హాజరై గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామస్తులంతా ఐక్యంగా నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని గ్రామదేవత ఆశీస్సులు తమ గ్రామం పై చల్లగా ఉండాలని అందరూ పాడి పంటలు పిల్లాపాపలతో అభివృద్ధి చెందాలని గ్రామ దేవతకు పూజలు చేసినట్లు వారు తెలిపారు పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరి స్థానిక టిడిపి నాయకులు నరసింహారెడ్డి మురళీకృష్ణ నాయుడు,కల్లు మునెప్ప మల్దకల్ మధు స్థానిక వైసిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జంగమహేశ్వర సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సం..

కర్నూలు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : ఈనెల 26వ తారీకు ఆదివారం ఉదయం 10 గంటలకు మీటింగ్ హాల్ జడ్పీ కాంపౌండ్ కర్నూల్ నందు జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమహేశ్వర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు కర్నూల్, మరియు గౌరు చరిత రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే, సాదర ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రికను జంగమహేశ్వర సంక్షేమ సంఘం కర్నూల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున అయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రయ్య గారు, గౌరవాధ్యక్షులు నాగేశ్వరయ్య, గౌరవ సలహాదారులు నందల మఠం గంగాధర శాస్త్రి , కర్నూలు జిల్లా జంగమహేశ్వర సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మల్లికార్జున అయ్య, జంగమహేశ్వర సంక్షేమ సంఘం కర్నూల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరయ్య తదితరులు కలిసి గౌరవప్రదంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని జంగమ మహేశ్వర బందు మిత్రాదులందరు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరడమైనది.

యల్.నగరంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

వెల్దుర్తి,అక్టోబర్24,ప్రభాతవార్త : మండలంలోని యల్.నగరం గ్రామంలో బోయ కేశన్న(60) అనే రైతు అప్పుల బాధతో గడ్డిమందు సేవించి ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు తనకున్న మూడున్నర ఎకరాల పొలంలో పత్తి,మామిడితోట సాగుచేసి జీవనం సాగిస్తున్నాడు.అయితే గత నాలుగు సంవత్సరాలుగా పంట చేతికి రాకపోగా అప్పులు దాదాపు రూ.15లక్షలకు చేరుకున్నాయి.అవి ఏలా తీర్చాలో అని నిత్యం మదనపడుతూ గురువారం తన పొలానికై తెచ్చుకున్న గడ్డిమందును ఆ రైతు తాగి నాగులకట్ట వద్ద ఉన్న బండ మీద అపస్మారకస్థితిలోకి చేరుకోగా గ్రామస్తులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు.వారు అతన్నిచికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ కోలుకోలేక శుక్రవారం తెల్లవారుజామున ఆ రైతు చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మంత్రాలయం, అక్టోబరు24, ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షించడంలో మన మందరం బాధ్యత వహించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ అన్నారు. శు క్రవారం మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడితే మన ప్రాణాలను పర్యావరణం కాపాడుతుందన్నారు. అనంతరం ఆవరణలో సుమారు 200 వరకు మొక్కలు నాటారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఈ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భక్తవత్సలం, ప్రసాద్, టీఏ వితేంద్రరెడ్డి, లక్ష్మణ్, గౌరీనాథ్, ఎఫ్ఏ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందించిన ఎమ్మేల్యే

కోడుమూరు,అక్టోర్ 24, ప్రభాతవార్త : ముఖ్యమం త్రి సహాయనిధి కింద కోడుమూరు పట్టణంకు చెందిన పూడూరు లక్ష్మీదేవి ఆరోగ్యం మెరుగుపర్చేందుకు రూ.1.62వేల రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు జేసింది. ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంను శుక్ర వారం కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి బాదిత కుటుంబానికి చెందిన భీముడుకు అందజేశారు. బాదిత కుటుంబానికి చెందిన భీముడు మాట్లాడారు. తన భార్యకు మోకాళ్ల నొప్పుల వ్యాధితో బాధపడుతోందన్నారు. వీటికి తక్షణమే ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఈ ఆపరేషన్ చేయించేందుకు తనదగ్గర ఆర్థిక స్థోమత లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యాను. ఈ విషయంపై తాను కోడుమూరుకు చెందిన టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్,బోయ ఎల్లప్ప నాయుడుల దృష్టికి తీసుకుపోయానన్నారు. ఈ సమస్యపై తమ గ్రామ నాయకులు ప్రత్యేక దృష్టి సారించి తన భార పూరుడు లక్ష్మీదేవి వైద్యం కోసం కోడుమూరు ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరికి విన్నవించారు. ఎమ్మేల్యే తమపై చూపిన చోరవతో నేడు సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లక్ష 62వేల రూపాయలను మంజూరు చేశారన్నారు. తనకు చేసిన ఈ సహాయంను ఎన్నటికి మరువలేమని, సిఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయించిన కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరికి, జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

క్యాష్ కౌంటింగ్ మిషన్ విరాళం

బనగానపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్తః మండలంలోని యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానంకు వాసవీసేవా సంఘం వైస్ ప్రసిడెంట్ అలువాల మద్దిలేటి స్వామి శుక్రవారం యాగంటి దేవస్థానానికి రూ.8 వేలు విలువచేసే క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను ఆలయ అధికారులకు సత్రం యాజమాన్యం వారిచే అందజేశారు. సత్రం యాజమాన్య దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సి నాగరాజు, గుండా మురళీ, ఆర్యవైశ్యులు, ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ, దేవేంద్రశర్మ, చిన్న, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

కల్తీ మద్యం అమ్మకాలు వైసీపీతోనే సాధ్యం

గోనెగండ ్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త : కల్తీ మద్యంను అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడటం ఇతరుపై బురద జల్లటం వైసీపీకే సాధ్యం అని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, నజీర్‌సాహెబ్,టౌన్ అధ్యక్షుడు రహంతుల్లా, రంపూరం రఫిక్ అన్నారు. శుక్ర వారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని మద్యం దుకాణం దగ్గర క్యూఆర్‌కోడ్‌తో స్కాన్ చేసి అమ్మకాలు జరుతున్నట్లు మద్యం కల్తీ దా లేక ఒరిజనల్ దా అని చెక్ చేసుకునే విధానంను ప్రజలకు టీడీపీ నాయకులు అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ నాయకులు కూటమీ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారన్నారు కూటమీ ప్రభుత ంలో నకిలీ మద్యం అమ్మకాలు జరగడం లేదన్నారు. అందుకు గాను బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి మద్యం యొక్క డిటెయిల్ ్సను తెలుసుకోవచ్చునన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు.గతంలో వైసీపీ నాయకులు చేసిన నకిలీ మద్యం వ్యాపారం ఎక్కడ బయట పడుతుందోనని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఈ కుయాక్తులు చేస్తున్నారని తెలిపారు. డా.మిన్నల్లా, పక్రుద్దిన్, రాజేష్, శ్రీధర్‌నాయుడు, టామట ఉసేన్ పాల్గొన్నారు.

అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

– అధికారుల గైర్హాజరుపై ఫిర్యాదులు

ఆళ్లగడ్డ, అక్టోబర్ 24, ప్రభాతవార్తః మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓ నూర్జహాన్ ఆద్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై అయా శాఖల అధికారులు వివరించారు. ఎంపీడిఓ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నం దున గ్రామాల్లో రెవిన్యూ, పంచాయితీకార్యదరు ్శలు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను సమీక్షించా లన్నారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో మౌళిక వసతులు సరిగా లేకపోవడంతో నల్లగట్ల గ్రామంలో స్కూల్‌లోకి నీరు రావడంతో స్కూల్ క్లోజ్‌చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పి-4 విధానంపై ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అధికారులు పి-4 విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విఫలమవుతున్నారన్నారు. పి-4పై సంబంధిత అధికారులు ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి బంగారు కుటుంబాలను వెలికితీసేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అయాశాఖల అధికారులు గ్రామాల్లోని సమస్యలను అభివృద్ధిని వివరించే విధంగా తప్పని సరిగా సమావేశానికి హాజరుకావాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ నరసింహాప్రసాద్, బాషా, తీట కిటలాడింది. ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడదాం..

– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.పి.నారాయణస్వామి – సీఐటీయూ నూతన మండల కమిటీ ఎన్నిక

హొళగుంద, అక్టోబరు24, ప్రభాతవార్త; కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడదామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.పి.నారాయణస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం సా ్థనిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఐటీయూ మండల 5వ మహాసభ రామాంజనేయులు అధ్యక్షతన చేపట్టినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.పి.నారాయణస్వామి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.24 వేలు ఇవ్వాలని, కేంద్రంపై తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలని, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అనంతరం 16 మందితో సీఐటీయూ మండల కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. ఇందులో అధ్యక్ష కార్యదర్శులుగా రామాంజనేయులు, నాగరాజు, గౌరవ సలహాదారులుగా వెంకటేష్, సహాయ కార్యదర్శిగా మల్లయ్య, పరిమళ, సరస్వతి, మండల ఉపాధ్యక్షులుగా నాగరాజు, సలోని, గంగన్న, కమిటీ సభ్యులుగా ఉలిగయ్య, వీరేష్, గురుపాద, నగేష్, సిద్ధలింగ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం

హొళగుంద, అక్టోబరు 24, ప్రభాతవార్త; పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని, ప్రజలు ఎవరు కూడా వలసలు వెళ్లొద్దని ఏపీడీ పక్కిరప్ప ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలకేంద్రమైన హళగుందలోని బీసీ కాలనీ, దిడ్డి కాలనీలో ప్రజలతో సమావేశమై మాట్లాడారు. అలాగే ఉపాధి హామీ పదథం జాబ్ కార్డు ఉన్న వారు జాబ్ కార్డు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వలస వెళ్లే వారు మాట్లాడుతూ ఈ ఒక్క నెల వలస పనులకు వెళ్లి వస్తామని, తమకు రోజుకు రూ.1000 చొప్పున కూలీ డబ్బులు వస్తాయని కూలీలు తెలిపారు. తిరిగి మళ్లీ గ్రామానికి వచ్చి ఉపాధి పనుల్లో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తిమ్మారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ నాగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మవ్వ..

మద్దికెర, అక్టోబరు 24, ప్రభాతవార్త; గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మవ్వకు శుక్రవారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

జిల్లా స్థాయిలో మెరిసిన అక్షరశ్రీ పాఠశాల విద్యార్థులు

– కర్నూలు జిల్లా బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన విద్యార్థులు

ఆదోనిటౌన్, అక్టోబరు 24, ప్రభాతవార్త; కర్నూలు జిల్లా బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో అక్షర శ్రీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ మేఘ నాథ్‌రెడ్డి, ఎండీ ఎ.పల్లవి తెలిపారు. శుక్రవారం ప్రతిభ చాటిన విద్యార్థులను వారు సన్మానిం చారు. వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన బాస్కెట్ బాల్ ఓపెన్ టోర్నమెంట్‌లో అక్షరశ్రీ అండర్-14 బాలుర విభాగంలో 2వ స్థానం, అండర్-14 బాలికల విభాగంలో 3వ స్థానం కైవశం చేసుకున్నారన్నారు. కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన బాస్కెట్ బాల్ పోటీలకు కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ దస్తగిరి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. కోచ్, పీఈటీ షాషావలిని ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రఘు, ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయండి

– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) ఆదేశాల మేరకు ఈనెల28న పత్తికొండ పట్టణంలో నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తెలిపారు.కర్నూలు నగరంలోని ఆమె తన స్వగృహంలో శుక్రవారం రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకులతో కలిసి ఆమె వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యపరిరక్షణకై ఆరోగ్యశ్రీ వంటి పథకాలెన్నో అమలుచేయడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో వైద్యహక్కులను దెబ్బతీయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించాలనే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు.విద్య,వైద్యంకు జగనన్న తగిన ప్రాధాన్యత కల్పించారని గుర్తుచేశారు.వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,విద్యారిసంఘాలు,మేధావులు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొనాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ విభాగం ప్రెసిడెంట్ నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,రత్నాపల్లి రమణారెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఐసిలో నూతన నియమకాలు చేపట్టాలి

ఆత్మకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : ఎల్ఐసిలో నూతన నియమకాలు నియమించే విదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆల్ ఇండియా ఇన్సురెన్సు ఎంపా ్లయిస్ అసోసియేషన్ కడప డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.శ్రీనివాస్, ఎ.రఘునాధరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఆత్మకూరుశాఖ అధ్యక్షులు విజయ్‌కుమార్ అధ్యక్షతనంలో సర్వసభ

విద్యా హక్కు చట్టాన్ని సవరణ చేయాలి - పిఆర్‌టియు

: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తాం : 5 సంవత్సరాల సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నోటిఫికేషన్‌పై పిఆర్‌టియు అగ్రహం : డిఎస్సీల ద్వారా ఉపాధ్యాయులకు టెట్ అవసరంలేదు : ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి : పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాష

ఆత్మకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : డిఎస్సీ ఉపాధ్యాయ పరీక్షలో ఉతీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తామని పిఆర్‌టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాష తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలసి విద్యాహక్కు చట్టం సవరణ చేయాలని సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నోటీఫికేషన్‌పై పిఆర్‌టియు అగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌బాష మాట్లాడుతూ పిఆర్‌టియు సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపాధ్యాయులు సాధించుకోవాల్సిన హక్కులపై పిఆర్‌టియు అండగా ఉంటుందని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్‌తో ఎలాంటి సంబంధం లేకుండా వాలను విదులో కొనసాగించే విదంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. డిఎస్సీల ద్వారా నియమించిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మన రాష్ట్రంలో అందరి కంటే ముందున్న వారికి టెట్ తప్పని సరిగ్గా నోటీఫికేషన్ జారీచేయడం సమంజసం కాదని తీవ్రంగా ఖండించారు. మొదటగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సుప్రీంకోర్టులో సివిల్ అపీల్ 1385 - 2025పై రివ్యు ఫీటిషన్ దాఖలు చేయాలని అదే విదంగా విద్యాహక్కు చట్టం సెక్షన్ 23కి సవరణ చేయాలని కోరారు. 30 సంవత్సరాల సర్వీసు పైబడిన ఉపాధ్యాయులకు టెట్‌కోసం సిద్దమవడం కష్టంతరమని ప్రభుత్వం ఈ విషయంపై

పునరాలోచన చేయాలని ప్రభుత్వాని కోరారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు లబించడానికి చేయాల్సిన హక్కులపై ఉపాధ్యాయులందరు ఏకదాటిగా తరలి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకునే వచ్చే విదంగా పిఆర్‌టియు ముందుంటుందని వివరించారు. ఈ సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, నూర్ మహ్మద్, హుసేన్ సాహెబ్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, హనుమంతు, కార్యవర్గసభ్యులు ఖాజా, ఉపాధ్యాయులు సురేష్, కృష్ణవేణమ్మ, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బైరెడ్డి శబరి

పాములపాడు, అక్టోబరు 24, ప్రభాతవార్త: పాములపాడు ఎస్సీ కాలనీలో ఎంపీ నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, టీడీపీ స్టార్ లీడర్ బైరెడ్డి శబరి పూజలు నిర్వహించి రిబ్బన్ కటిచేసి ప్రారంభించారు. మినరల్ వాటన్‌ను మొదటి బిందె ఎస్సీకాలనీ మహిళకు పంపిణి చేశారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కలుషిత నీటిని తాగడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని త్రాగునీటి వల్లే అనారోగ్యానికి గురవుతారని ప్రతి ఒక్కరు శుద్ధిచేసిన రక్షిత నీటిని తాగాలని ఆమె తెలిపారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదంలో సుమారు 20 మంది చనిపోయారని ఈసంఘటన అందరిని కలిచివేసిందని ఈఘటన బాధకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చనిపోయిన వారికి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా, చికిత్స పొందేవారికి రూ.50 వేలు అందించనున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా టెలికాం కమిటీ అడ్వయిజర్ కురువ రమేష్, సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ సువర్చల, టిడిపి సీనియర్ నాయకులు కురువ యల్లయ్య, టేకూరి సాయి, గాండ్ల సురేష్, మైనార్టీ నాయకులు అన్వర్ బాష, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున యాదవ్, వెంకటస్వామి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

వర్షాలకు కూలిన పాత మిద్దె..

సాతనూరు(కోసిగి), అక్టోబరు 24, ప్రభాతవార్త : ఇటీవల నిరంతరంగా కురిసిన వానలకు పాత మిద్దె కూలిపోయింది.. దీంతో అందులో నివాసముంటున్న కుటుంబం రోడ్డు పాలైయింది.కోసిగి మండలం సాతనూరు గ్రామంలో ఈడిగ శివగంగా అనే మహిళకు చెందిన పాత మిద్దె వరుసగా కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా కూలిపోయింది..కాగా అందులో నివాసముంటున్న కుటుంబం క్షేమంగా బయట పడ్డారు.. గ్రామానికి చెందిన గంగాదర్ కుటుంబం వారు పూర్వికులు ఇచ్చిన ఇంట్లోనే ఎంతో కాలంగా నివాసం ఉంటున్నారు.. దానిని మరమ్మత్తు చేయించి అలాగే ఇంట్లో కాపురం ఉంటుండగాఈ నెల 21వ తేది రాత్రి కురిసిన వానలకు ఒక్కసారిగి కుప్పకూలి పోయింది.. అయితే అందులో ఉండే వారు అప్రమత్తమై వెంటనే ఇంట్లో నుండి బయటకు వచ్చారు..కానీ కుటుంబీకులకు ఎలాంటి అపాయం జరగలేదు..ఇల్లు కూలి పోవడంతో తాము రోడ్డు పాలైనట్లు కుటుంబీకులు తెలిపారు.. ఈ మేరకు తమకు ఉండడానికి నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేయాల్సిందిగా కుటుంబీకులు తహశీల్దార్ వేణుగోపాల్‌కు మొరపెట్టుకున్నారు..

టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయడంలో జాప్యం ఎందుకు?

- మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కర్నూలు విద్య, అక్టోబరు 24, ప్రభాతవార్త: విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 2010 ముందే నియామకం కాబడి పనిచేస్తున్న ఇన్ సర్వీసు టీచర్లు అందరు టెట్ ఉత్తీర్ణత పొందాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం జాప్యం లేకుండా రివ్యూపిటిషన్ వేయాలని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010 ముందు నియమింపబడిన ఇన్ సర్వీసు టీచర్లు (రిటైర్‌మెంట్‌కు 5సంవత్సరాలు ముందున్నవారు తప్ప) అందరు వృత్తిపరమైన విద్యా అర్హతతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్ష ఇరవైవేల మంది ఇన్ సర్వీస్ టీచర్లు టెట్‌పై అందోళన చెందుతున్నారని వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ వేయడంతో పాటు పార్లమెంటులో విద్యాహక్కు చట్ట సవరణకు కృషిచేయాలని కోరారు. ఏఐఎస్‌టిఎఫ్ జాతీయ నాయకులు ఎస్టీయు రాష్ట్ర మాజీ అధ్యక్షులు జోసెఫ్ సుధీర్ బాబు ఈ శన్మార్తి, మాజీ ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, ప్రధాన కార్యదర్శి టికే జనార్ధన్, ప్రసాద్‌రెడ్డి, అజీమ్ బేగ్, శ్రీనివాసులు పాల్గొన్నారు

దేశంలోనే తిరుగులేని శక్తిగా బిజేపి..

కోసిగి, అక్టోబరు 24, ప్రభాతవార్త : భారతదేశంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజేపి తిరుగులేని శక్తిగా మారిందని, దీనిని ఢీ కొట్టే పార్టీ రాలేదని, ఇక రాదని హైకోర్టు న్యాయవాది, బిజేపి జిల్లా నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగిలోని బెలగల్ రోడ్డు పెట్రోల్‌బంక్ సమీపంలో బిజేపి నూతన కార్యాలయం ప్రారంభించారు. గ్రామానికి చెందిన జడ్లగేరి ఈరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా బిజేపి జెండాను ఆవిష్కరించారు.. అనంతరం జరిగిన సభలో పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణకు మారు పేరైన భారతీయ జనతా పార్టీలో కొనసాగాలంటే అంకితభావం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగానే ఈ పార్టీలోకి చేరేందుకు ప్రతి ఒక్కరు కుతూహల పడుతున్నారని, దేశంలోనేకాక రాష్ట్రం, జిల్లాలో కూడా ఈ బిజేపి బలోపేతం అవుతోందన్నారు.. అయితే కూటమిగా ఉన్న తమ ప్రభుత్వంలోనే తెదేపా నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని, అవినీతిని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోసిగిలో పోలీసు శాఖ పనితీరు వైఫల్యమని పోలీసు అధికారులను దుయ్యబట్టారు. పోలీసులు తమ పనితీరు మార్చుకోకపోతే కష్టతరంగా ఉంటుందన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గించడంతో సామాన్యులకు ఊరట కలిగిందన్నారు. అనంతరం కోసిగి ప్రాంతంలో బిజేపిని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బిజేపి నాయకులు దేశాయి, మేరి, వివిధ మండలాల బిజేపి నాయకులు, పాల్గొన్నారు

బిజేపి అధ్యక్షుడిగా జడ్లగేరి ఈరన్న:- కోసిగికి చెందిన జడ్లగేరి ఈరన్నను బిజేపి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు పురుషోత్తం రెడ్డితెలిపారు. గతంలో పెండేకంటి రాముడు ఉండగా ఆయన కాల వ్యవధి అయిపోవడంతో ఈరన్నను ఎంపిక చేసినట్లు తెలిపారు..

మొక్కజొన్న రైతులను కూటమి ప్రభుత్వం అదుకుంటుందా?

: కన్నీళ్లు పెట్టిస్తున్న రైతుల కష్టాలు..

మహానంది, అక్టోబరు 24, ప్రభాతవార్త : ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న పంటను సాగుచేసిన రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మొక్కజొన్న పంటకు గీరాకి ఉండటంతో మహానంది మండలంలో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేశారు. ఎకరాకు రూ.25 వేలు ఖర్చుచేశారు. ఈసారి ప్రకృతి సహకరించకపోవడంతో దిగుబడి ఎకరాకు 20 నుంచి 30 క్వింటాల్లోపు వచ్చిందని, పంటను కోసి రోడ్లపై, కలాలల్లో అరబెట్టుకుంటారు. కురుస్తున్న వర్షంతో మొక్కజొన్న ధాన్యం తడవకుండ ఉండడానికి రైతులు చాల కష్టాలు పడుతున్నారు. టార్పిలిన్ పట్టలతో ధాన్యాన్ని కప్పిపెట్టారు. వర్షానికి ధాన్యం తడిచి మొలకలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాకు రూ.2,400లు నిర్ణయించింది. తడిసిన ధాన్యాన్ని క్వింటా రూ.1800ల ప్రకారమైన కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. పెట్టుబడులు కూడ వచ్చ పరిస్థితులు కనిపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ముందుకు రావాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి తడిసిన ధాన్యాన్ని కోనేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉప్పొంగిన వేదావతి...

- ఆంధ్ర,కర్ణాటకకు స్తంభించిన రాకపోకలు - భారీ వర్షాలకు 200 ఎకరాల్లో నేలకొరిగిన వరి పంటలు

హాలహర్వి, అక్టోరు24, ప్రభాతవార్త ; మండలంలో గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు గూళ్యం సమీపంలో ఉండే వేదావతి నది ఉప్పొంగింది. దీంతో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గూళ్యం నుంచి బళ్లారి, మోకా, శిరుగుప్ప తదితర కర్ణాటక గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదమని తెలిసినా పుట్టి ప్రయాణం చేస్తున్నారు. అలాగే గత ఐదు రోజులుగా ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు మండలంలోని బాపురం, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో దాదాపు 200 ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలకు వరి పంట నేలకు ఒరిగిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పంట పెట్టుబడి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేశామని రైతులు వాపోతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు

కోవెలకుంట్ల,అక్టోబరు 24,ప్రభాతవార్త : ఇంటిలో ఇల్లా అక్షరాశ్యురాలు అయితే అ ఇంటికే వెలుగని వయోజన విద్య నోడల్ అదికారి బాస్కరరెడ్డి అన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా చేపట్టిన వయోజన విద్య కార్యక్రమంలో బాంగా కోవెలకుంట్ల మండలంలోని 2200మంది నిరక్ష రాశ్యులను గుర్తించారు. అందులో బాగంగా స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగు ఎపి చంద్రశేఖరు అద్వర్యంలో శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈసమావేషము పాల్గొన్న నోడల్ అదికారి మాట్లాడుతూ ప్రతి ఇంటిల్లో మహిళలు విద్యావంతురాలు కావాలనే సంకల్పముతో ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ వయోజన కేంద్రలను ఏర్పాటు చేశారని ప్రతి 10మంది మహిళలకు ఒక వాలంటరీను ఏర్పాటు చేశామన్నారు.వీరందరికి 5గంటల నుండి రాత్రి 7గంటల వరకు అక్షరాలు నేర్పుతారని చెప్పారు. వారికి సర్టిపికెట్లు కూడా జారీ చేయడము జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో యండిఓ, యంఈఓలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

నంద్యాల హాస్పటల్,అక్టోబరు 24,ప్రభాతవార్త: నంద్యాల రైల్వే స్టేషన్ రోడ్డు ఎస్‌పిజి హైస్కూల్ ఎదరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు శ్రావణ్‌కుమార్ మృతి చెందాడు. గురువారం రాత్రి బైక్‌పై వస్తున్న వెళుతున్న అతనికి ఎదురు వచ్చిన ధ్విచక్ర వాహానం ఢీ కొనడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్తానిక ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించి వైద్యం అంధించారు. అయితే పరిస్థితి విషమంగా ఉడడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు కిమ్స్ హాస్పటల్‌కు తరలించారు. అక్కడ ఆయన కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. శ్రావణ్‌కుమార్ యుటిఎఫ్ నాయకుడుగా, వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తూ ఇటీవలే పధోన్నతిపై బనగానపల్లి మండలం ఇల్లూరు కొత్తపేట ఉన్నత పాఠశాలలో బయాలజీ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే యుటిఎఫ్ నాయకులు, పాఠశాల సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు,. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు.

వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ అవిస్కరణ

ఆళ్లగడ్డ, అక్టోబరు 24, ప్రభాతవార్త: కర్నూలు పార్లమెంటు పరిశీలకులు, మాజీ శాసన మండల సభ్యులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ గంగుల బిజేంద్రారెడ్డిల అదేశాల మేరకు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ అవిస్కరణ చేశారు. ఆళ్లగడ్డ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాజేంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కశెట్టి నాగేశ్వర్‌రావు,కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, ఇంటలెక్షువల్స్ ఫోరం విభాగం అధ్యక్షులు డా.శీలం సురేంద్రనాద్‌రెడ్డి, బూత్ కమిటీ విభాగం అధ్యక్షులు గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మాదం చెన్నయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు యాదవాడ నరసింహారెడ్డి, చింతకుంట రాజారెడ్డి పాల్గొన్నారు.

నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే మనలక్ష్యం

రుద్రవరం, అక్టోబరు 24, ప్రభాతవార్త: నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే మనలక్ష్యంగా ఉల్లాస్ అక్షరాస్యత వాలంటీర్లు కృషిచేయాలని ఎంపీడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో దాదాపు 320 మంది ఉల్లాస్ వాలంటీర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో ఒక్కొక్కరు 10 మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు. 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల్లోపు ఉన్న చదువురాని వారిని గుర్తించి వారికి అక్షర పాఠాలు నేర్పాలన్నారు. సాయంత్రం సమయంలో ఒక గంట పాటు చదువు నేర్పాలన్నారు.మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని వాలంటీర్లను ఆమె కోరారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వసంతకుమారి, ఉపాది హామి ఈసీ సుబ్బన్న, వయోజన విద్య సూపర్‌వైజర్ ఫయాజ్, వెలుగు సీసీలు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పి.ఐసమ్మ

ఆలూరు,అక్టోబరు 24,ప్రభాతవార్త: ఎస్‌జిఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి బాలిబాల్ పోటీలకు ఆలూరు గిరిజన బాలికల పాఠశాల విద్యార్థిని పి.ఐషమ్మ ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.రేఖమణి తెలిపారు. ఈ నెల 23న కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన మండల, జిల్లా స్థాయి వాల్‌బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయికి ఐషమ్మ ఎంపిక అయిందనని, ఈ నెల 27 నుండి 30 వరకు వెస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరులో జరుగు రాష్ట్రస్థాయి వాల్‌పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన ఐషమ్మను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినంధించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులు క్రిష్ణ, ప్రతాప్, క్రీడాకారులను అభినంధించారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

నందికొట్కూరు,అక్టోబరు 24,ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిడిపివో మంగవళ్ళీ మాట్లాడుతు బాలికలపై జరుగుతున్న అత్యచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ బాలికా దినోత్సవాన్ని ప్రకటించిందని, అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్ 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని సిడిపివో తెలిపారు. ప్రధానంగా ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కోంటున్న లింగ అసమానతలు,చట్టపరమైన హక్కులు, బలవంతపు బాల్య వివాహాలపై వివక్షతపై అవగాహన పెంచడమే అంతర్జాతీయ బాలికా దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, డిసిడిపివో స్వప్నప్రియదర్శిని, ఎంఈవో రామిరెడ్డి మాట్లాడుతు బాలికలు చట్టాలపై అవగాహనన కలిగి ఉండాలని, మీరు విద్యను పొందకలిగితే అన్ని రంగాలలో రాణించవచ్చునని, బాల్య వివాహాలను ప్రోత్సాహించరాదని వారు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, పావని, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు,

వ్యక్తి అదృశ్యం

మహానంది, అక్టోబరు 24, ప్రభాతవార్త: మహానంది మండల పరిధిలోని అబ్బీపురం గ్రామానికి చెందిన తలారి రామమద్దిలేటి అనే వ్యక్తి నాలుగు రోజుల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటూ మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని కుమారుడు, మధు, రామయ్య కోరారు.

అనారోగ్యంతో రాంకో ఫ్యాక్టరీలో కూలీ మృతి

కొలిమిగుండ్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో అనారోగ్యంతో కూలీ మృతిచెందారు. వివరాల్లోకి వెళ్లితే వీరిది జార్ఖండ్ రాష్ట్రం పాలం జిల్లా టీసీబార్‌కట్ గ్రామానికి చెందిన కమలేష్ కుమార్ (30) అనే వ్యక్తి రాంకో సిమెంటు ఫ్యాక్టరీలో యూఆర్‌సీ కంపెనీలో కూలీపనికి వెళ్లెవారు. కమలేష్‌కుమార్ అనారోగ్యంతో ఉండి రాంకో ఫ్యాక్టరీలోని లెబర్ కాలనీలో నివాసం ఉంటే రూంలో రక్తపు వాంతులు చేసుకొని స్పృహకోల్పోయి కిందపడి పోతుండగా తనతోపాటు రూంలో ఉన్నవారు చూసి తాడిపత్రి ఆసుపత్రికి తరలించగా అక్కడికి వెళ్లే లోగ చనిపోయారని మృతుని తమ్ముడు అనుజ్ రాజవంశీ తండ్రి బైజురాజ్‌వర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి

- లక్షలు విలువచేసే భూమిని శ్మశానికి దానం

ఆస్పరి,అక్టోబరు 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో స్మశానం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి రూ.20 లక్షలు విలువ చేసే ఎకరా భూమిని స్మశానం కోసం మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి దానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రమైన ఆస్పరిలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భూమిని రిజిస్ట్రేషన్ చేయించారు. సర్పంచ్‌గా ఉన్నప్పుడు గ్రామానికి నాగనాథనహాళ్ళి ఎస్.ఎస్.ట్యాంక్ నుంచి నీటిని సరఫరాను సాదాపురం పంప్ హౌస్ నుంఇ పైప్‌లైన్ వేసి గ్రామానికి నీరు అంధించారు. అలాగే ఊరతం సిసి రోడ్లు డ్రైనేజీలు వేసి సమస్య లేకుండా అభివృద్ధి చేసిన పేరు ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ పత్రాలను గ్రామ సర్పంచ్ భర్త పులికొండ రంగన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డిలకు అందజేశారు. రిటైర్డ్ విఆర్‌ఓ సీతారామి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, ఎంపిటీసి నరసన్నలు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కృష్ణమూర్తి, దబ్బా వెంకటేష్, మునిస్వామి, అతిఫ్, లింగమయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

కాసులు ఇస్తేనే ట్రెజరీలో కాసులు(బిల్లులు)మంజూరు

పత్తికొండ,అక్టోబరు 24,ప్రభాతవార్త: పత్తికొండ సబ్ ట్రెజరీ కార్యాలయంలో కాసులు ఇస్తేనే ట్రెజరీలో బిల్లులు మంజూరు చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపించారు.ట్రెజరీ సిబ్బందికి కాసులు ఇచ్చిన వారికి మాత్రమే బిల్లులు చేస్తున్నారని, ఇవ్వని వారికి తప్పులు పడుతు బిల్లులు చేయకుండా జాప్యం చేస్తు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉద్

నిందితుడి తరలింపులో అటవీశాఖ.. అంత గోప్యమా..?

: మీడియాకు సమాచారం ఇవ్వకపోవడంలో పలు అనుమానాలు...?

(ఫైల్)

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు24, ప్రభాతవార్త :
కణితి కొమ్ము, చిరుతపులి గోరు కలిగిఉన్న వ్యక్తి తరలింపులో అటవీశాఖ గోప్యం పాటించడంలో అంతర్యం ఏమిటని కాలనీలో చర్చానీయాంశంగా మారింది. ఈ నెల ఎనిమిదవ తేదిన పాత సుండిపెంటలో ఓ వ్యక్తి ఇంట్లో వన్యప్రాణికి చెందిన కణితి కొమ్ము, చిరుతపులి గోరు కలిగి ఉన్నారన్న సమాచారం ఉన్నాతాధికారులు అందడంతో సుండిపెంట అటవీశాఖ అధికారులు సోదాలు చేసి వాటిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. తదుపరి అటవీశాఖ అధికారులు మీడియా సమావేశం పెట్టి ఆధారాలను చూపి వైల్డ్‌లైప్ యాక్ట ప్రకారం వీటిని కలిగిఉండటం నేరమని సుండిపెంట అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలోనే నింధితుడు అందుబాటులో లేడు వారు వచ్చిన తరువాత విచారణ అనంతరం సమాచారం మీడియాకు పూర్తి వివరాలు తెలుపుతామని అన్నారు. నిందితుడిని విచారణ అనంతరం గుట్టు చప్పుడు కాకుండా సుండిపెంట అటవీశాఖ అధికారులు మీడియాకు తెలపకుండా గోప్యంగా ఆత్మకూరు న్యాయస్థానంలో హాజరుపరచడంలో అంతర్యం ఏమిటన్నది ప్రశ్నార్థాకంగా మారింది. నిందింతున్ని కాపాడే ప్రయత్నంలో అటవీశాఖలో పాత్రదారలేవరు...? సూత్రదారలేవరు...? అటవిశాఖ విచారణలో నిందింతునికి స్టేషన్ బెయిల్ మంజూరు చేసినట్లు ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. విధి నిర్వహణలో భాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు ఎవరి స్వప్రయేజనం కొసం నిందింతున్ని కాపాడే ప్రయత్నం జరుగుతుందొ వెలుగు చూడాల్సి ఉంది. ఇంత జరిగాకా

(ఫైల్)

నిందితున్ని న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టడంతో స్టేషన్ బెయిల్ మంజూరు చేసిన తరువాత మరల నేను రిమాండుకు ఆదేశించడం ఏమి ఉందని న్యాయమూర్తి అటవీశాఖ అధికారులను ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. కేసును నీరుగార్చే ప్రయత్నం అటవీశాఖ అధికారులు ఏమైన చేస్తున్నారా...? అదికారుల తీరుపై కాలనీలో విమర్శలు వేల్లు వేత్తుతున్నాయి. అటవీశాఖ అధికారులు కొన్ని కేసుల్లో విచారణ పేరుతో కాలయాన చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. సుండిపెంట అటవీశాఖ అధికారులు కణితి కొమ్ము, చిరుతపులి గోరు కేసును ఎన్ని మలుపులు త్రిప్పుతారో...? వెచిచూడాల్సి ఉంది.

బస్సు పరిస్థితిని అంచనా వేయకుండా క్లీన్ చిట్ ఇవ్వడం దారుణం

కర్నూలు అర్బన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :
ఘోరమైనటువంటి రోడ్డు ప్రమాదం కర్నూలు జిల్లాలో జరగడం చాలా బాధాకరం ఎందుకంటే 19 మంది చనిపోయి 12 మంది హాస్పిటల్ పాలు అయ్యారని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి అన్నారు. కర్నూలు సమీపంలో చిన్నటేకూరు గ్రామం దగ్గర జరిగిన బస్సు దుర్ఘటనకు సంబంధించి క్షతగాత్రులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బస్సు అధిక వేగం వల్ల ఈ ప్రమాదం జరిగిందని కనీస బాధ్యత లేకుండా డ్రైవర్ నిర్లక్ష్య ధోరణికి 19 మంది బలయ్యారని బస్సు డ్రైవర్ అద్దాలు ఓపెన్ చేయకుండా, ప్రయాణికులను, లేపకుండా, ఎగ్జిట్ డోర్ తీయకుండా తన ప్రాణాల్ని కాపాడుకుని ప్రయాణికుల ప్రాణాలను గాలికి వదిలేసి పారిపోయారు. డోర్లు తీసి ప్రయాణికులని అలర్ట్ చేసి ఉంటే ఎంతో మంది ప్రాణాలతో బయటపడే వారని అన్నారు. ప్రయాణికులు కాళ్లతో చేతుల తోటి బస్సు కిటికీ అద్దాలను పగల గొట్టుకొని కొంతమంది బయటపడ్డారని ఇంత నిర్లక్ష్యంగా బస్సు యాజమాన్యం ఉందని బస్సులో కచ్చితంగా

ఇద్దరు డ్రైవర్లు ఉండాలని అయితే ఒక డ్రైవర్ బస్సులో ఉండి ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పారిపోవడంతో ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని అన్నారు. అంతేకాకుండా బస్సు డ్రైవర్ బైక్ ను, డీ కొట్టిన వెంటనే బస్సును ఆపేసి ఉంటే ఇంత ప్రమాదం జరిగేది కాదని అంతేకాకుండా ఒక మంత్రి ప్రమాదం జరిగిన వెంటనే ఎటువంటి టెక్నికల్ పరిస్థితిని గమనించకుండా బస్సు అంతా పర్ఫెక్ట్ గా ఉందని క్లీన్ చీట్ ఇవ్వడం పై అంతర్గతవేమని ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు. అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ బస్సు కు అంతకుముందే 19 చలానాలు ఉన్నట్లు అధికారులు తెలిపారని పరిస్తితి ఏంటో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంతేకాకుండా యాజమాన్యం తప్పు, డ్రైవర్ నిర్లక్ష్య ధోరణి, ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. చనిపోయిన కుటుంబాలకి బస్సు యాజమాన్యం ప్రభుత్వము కలిసి ఒక్కొక్కరికి 50 లక్షల నుండి 1 కోటి రూపాయల వరకు ఎక్స్రేషియా ప్రకటించాలని అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజా ఉద్యమం వాల్ పోస్టర్లు విడుదల

ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త
మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం వాళ్ళ పోస్టర్లను వైయస్సార్సీపి ఇంచార్జ్ బుట్ట రేణుక, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమక్షంలో విడుదల చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ఆపాలని ఈనెల 28 తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ర్యాలీలు అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని కోరారు. కుటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుట్ట నీలకంఠప్ప, మండల కన్వీనర్ బసిరెడ్డి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల రోడ్ల నుంచి రహదారుల అనుసంధానానికి ఎంపీ ప్రతిపాదనలు

కర్నూలు అక్టోబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :
ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద మొదటి దశగా కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఆస్పరి మండలంలోని ఏ.జి రోడ్డు నుంచి శంకరబండ, చిప్పగిరి మండలంలోని నెమకల్ నుంచి సంగాల, హుళగుంద మండలంలోని హుళగుంద మార్లమడికి నుంచి నగరకన్వి వరకు మొత్తం రూ.3.37 కోట్లతో 4.22 కిలోమీటర్లకు గ్రామాల రోడ్ల నుంచి రహదారుల అనుసంధానానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రతిపాదనలు పంపారు...నగరంలోని తన కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ ఎస్.ఈ వేణుగోపాల్ తో ఎంపీ పి.ఎం.జి.ఎస్.వై పథకం పై సమీక్షించారు...ఈ సందర్భంగా జిల్లాలో రహదారులకు అనుసంధానం లేని గ్రామీణ ప్రాంత రోడ్లను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆయన ఎస్.ఈ ని కోరారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ రోడ్లకు రహదారులను అనుసంధానం చేస్తే పల్లె ప్రజలకు ఉపాధి, విద్య మరియు ఇతర సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ శాఖ ఈ.ఈ కరెన్న, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు..

బస్సు ప్రమాదం దుర దృష్టకరం కాటసాని

కర్నూలు అర్బన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త
కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్యలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. తెల్లవారుజామున బైక్ ను, డీ కొడంతో బైక్ లో ఉన్న పెట్రోలు కారి మంటలు వ్యాపించడంతో ఆ మంటలు బస్సుకు అంటుకొని బస్సులో ఉన్న ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది క్షతగాత్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

బస్సు దగ్ధం చాలా బాదాకరం మృతులకు ప్రగాఢ సానుబూతి

: క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించండి : మంత్రులు బిసి. జనార్దనరెడ్డి ఫరూక్‌లు

నంద్యాల, అక్టోబరు 24, ప్రభాతవార్తప్రతినిధి
బస్సు దగ్ధము కావడము చాలా బాదాకరని మృతులకు తమ ప్రగాడ సానుబూతి అలాగే క్షత గాత్రులకు మెరుగైన వైద్యము అందించాలని ఉమ్మడి జిల్లా అదికారులను మంత్రి బిసి జనార్దనరెడ్డి, యన్‌యండి ఫరూక్‌లు కోరారు. శుక్రవారము జరిగిన ఈ దుర్గటణ చాలా బాదను కలిగిస్తున్నది వారన్నారు. ఏకంగా 19మంది మృత్యువాతన పడటము మనస్సును కదలిస్తుందని మంత్రి బిసి దుబాయ్ నుండి ఒకప్రకటనలో తెలిపారు. అయితే 27మది మృత్యువాతన నుండి బయట పడటము మంచిదే అన్నారు. వారందరికి మెరుగైన వేద్యమొ అందించాలన్నారు. అలాగే బస్సును డికొట్టినప యువకుడు కూడా మృతి చెందడము చాలా బాదాకరమన్నారు. అలాగే గత రెండు రోజులుగా కురుపునతన్న బారీ అతిబారీ వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాఇలిని కోరారుబంగాళాకాతములో ఏర్పడిన అల్ప పీడన ప్రబావము వల్ల ఏదైన అనుకోని ప్రమాదాలు జరుగ వచ్చును కావున ప్రజలను అప్రమతము చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అదేశించారు. దుబాయ్ పర్యటనలో ఉన్న మంత్రి బిసి అక్కడినుండే అర్‌అండ్ బి అదికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ప్రజలను అప్రమతము చేయాలని చెప్పారు. అల్ప పీడము ప్రబావముతో బారీ అతిబారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న వేళ కాలువలు వంకాలు వాగులు తెగే ప్రమాదములో ఉందని అందుకు అవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని చెప్పారు. అల్ప పీడప్రబావముతో రాయలసీమ దక్షిణ కోస్తాజిల్లాలో ఎడతెరపి లేకుండా కురుప్తున్న బారీ వర్షాలపై అర్‌అండ:బి వాఖ ఈ ఎన్సీతో కూడా అయన చర్చించారు. క్షేనత స్థాయిలో బలహీనముంగా ఉన్న రోడ్లకు గుండ్లు పడి కోతకు గురయ్యే అవకాశము ఉన్న నేపద్యములో అదికారులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. రాయలసీమ దోణ కోస్తా ప్రాంతాల ప్లాష్‌ఫ్లడ్ కు గురయ్యే వాతావరణ వాఖ హెచ్చరిస్తున్న నేపద్యములో ఏదైన

సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకునిరావాలని మంత్రి సూచించారు. ఫ్లాష్‌ఫ్లడ్‌ల కారణంగా నదులు కాలువలు వాగులు వంకలు పొంగిపొర్లే ప్రమాదముపొంచి ఉన్ననేపద్యములో ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి అదేశించారు. అదికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా సాద్యమైనంత వేగముగా పునరుద్దరణ పనులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా కల్వర్టులు కూలితే ప్రజా రవాణాకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్నాట్లు చేసుకోవాలన్నారు. ఫ్లాష్‌ఫ్లడ్ లకు అవకావము ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపద్యములో అత్యవసరమైతే తప్ప ప్రజలురోడ్ల పూబకి రావద్దని మంత్రి బిసి జనార్దనరెడ్డి సూచించారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన టిడిపి జిల్లా ఇన్చార్జ్

కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 24ప్రభాతవార్త :
ఈరోజు ఉదయంహైదరాబాద్ నుండి బెంగళూరు బయలుదేరిన ప్రైవేట్ బస్సు కర్నూలు జిల్లా కర్నూలు మండలం, చిన్నటేకూరు గ్రామం సమీపమున బస్సుకు ఘోర అగ్నిప్రమాదం సంభవించి 20 మంది వరకు ప్రాణాలు కోల్పోగా మరి కొంత మంది బస్సు అద్దాలను పగులగొట్టుకొని ప్రాణాలను కాపాడుకోవడంజరిగింది. వారంతా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ చేరుకొని జరిగిన సంఘటనకు దిగ్భ్రతి చెంది మరణించిన వారి ఆత్మలకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంభాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, అలాగే ప్రాణాపాయాం నుంచి బయట పడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.

బస్సు యాక్సిడెంట్ సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

కర్నూలు అక్టోబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్థి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ఉలిందకొండ గ్రామం సమీపంలో జరిగిన బస్సు యాక్సిడెంట్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బస్సు యాక్సిడెంట్ లో గాయపడ్డ బాధితులను వారి బంధువులను పరామర్శించారు. వారికి ఏమైనా న్యాయం కావాలంటే కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు వారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా గాని నేరుగా గాని జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, కర్నూలు ను న్యాయ సహాయం కోసం ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం సహాయచర్యలపై పోలీసు అధికారులతో మరియు రెవెన్యూ అధికారుల మాట్లడారు.

శ్రీశైలం ధర్మకర్తల మండలి సమావేశం

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు24, ప్రభాతవార్త
శ్రీశైలం ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారంనాడు పరిపాలన భవన సమావేశం మందిరంలో జరిగింది. ఈ సమావేశం ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్‌నాయుడు ఆధ్యక్షతన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ప్రధాని శ్రీశైలం పర్యటన, అన్నప్రసాద వితరణ, ఆలయ ఆదాయ వ్యయాలను, భక్తులకు వసతి, దర్శనం మాస్టార్ ప్లాన్

తదితర వషాయాలను తెలిపారు. చైర్మన్ రమేష్‌నాయుడు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సామాన్య భక్తులకు మెరుగైన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

: జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్

నంద్యాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :
స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు

కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.

బస్సు ప్రమాదం చాలా భాధాకరం : ఎమ్మేల్యే

ఆలూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త:

చిన్నటేకూరు వద్ద హైదరా బాద్ నుండి బెంగుళూరు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో దాదాపు 25 మంది మృతి చెందడం భాధాకరమని ఆలూరు ఎమ్మేల్యే బూసినే విరుపాక్షి తెలిపారు. కూటమి ప్రభుత్వం వెంటనే భాధ్యులైన వారి కేసు నమోదు చేసి మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం తిరిగే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను నిభంధనల మేరకు ఉన్నాయా లేదా అని తనఖీలు చేపట్టాలని ఆయన తెలిపారు.

అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను ఆకస్మికంగా తనిఖీ

: కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి

కర్నూలు అక్టోబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనాల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఈ రోజు అనగా 24102025 న కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఆ

కాంపౌండ్ లోనే గల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీకార్యాలయం సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయ మును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరిం టెండెంట్ హుస్సేన్ బాష, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం, జూవే నైల్ జస్టిస్ బోర్డు చైర్మన్ అపర్ణ, మెంబెర్స్ సునీత మాధవి ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటనపై దిగ్భాంతి

– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, అక్టోబర్ 24, ప్రభాతవార్త:
కర్నూలు జిల్లా ఉల్లిందకొండ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ దిగ్భాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కావేరి ట్రావెల్స్ బస్సు దుర్ఘటనలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత దురదృష్టకరం, బాధకరం అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు.